www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 19 మార్చి 2023

5

'చిరతపూడి'లో వైఎస్ఆర్ పొలంబడి

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

చిరతపూడిలో శని వారం వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి సిహెచ్ డి.విజయ్ కుమార్ మాట్లాడుతూ పలు అంశాలపై రైతులు అవగాహన కల్పించారు. అన్నారు. పురుగు ఉధృతి, మిత్ర పురుగుల నిష్పత్తి ని బట్టి పురుగు మందులు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట బేబీరాణి ,రైతులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, కడలి రామకృష్ణ, దార్లంక గోవింద తదితరులు పాల్గొన్నారు.

ఉగాది లక్ష్యం పూర్తయ్యేనా..?

- గృహ ప్రవేశాలకు సమీపిస్తున్న గడువు
- మల్లగుల్లాలు పడుతున్న అధికారులు

ప్రజాశక్తి-మండపేట

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా పేద ప్రజలకు నిర్మిస్తున్న ఇళ్లు ఉగాది నాటికి పూర్తి చేయించి సామూహిక గృహ ప్రవేశాలు చేయాలన్న లక్ష్యం నెరవేరే పరిస్థితి కనిపించడంలేదు. అయితే లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలని అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. మండపేట నియోజకవర్గం పరిధిలో ఉగాది నాటికి 2191 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలనేది అధికారుల లక్ష్యంగా ఇప్పటికి వరకు కేవలం 520 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. నియోజకవర్గంలో 67 లే అవుట్లలో 7669 ఇళ్ల స్థలాలు వేయడంతోపాటు సొంత స్థలాలు 1545, పిఎస్‌పి 574తో కలిపి మొత్తంగాను 9788 కాగా అందులో 140 తిరస్కరణకాగా 9788 ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు 1622 ఇళ్లు పూర్తికాగా బిబియల్ 3484, బిఎల్ 3884 ఆర్ఎల్ 354, ఆర్‌సి 298 ఉన్నాయి. రాయవరం మండలంలో19 లే అవుట్లలో 1651, కపిలేశ్వరపురంలో 25 లే అవుట్లలో 1430, మండపేట మండలంలో 21 లేఅవుట్లలో 2750, పట్టణంలో 2 అవుట్లలో 1838తో పాటు 1545 సొంత స్థలాలలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరి 3 వతేది నుంచి మార్చి 21 లోపు 2191 ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులచే సామూహిక గృహ ప్రవేశాలు చేయించాలన్నది ప్రభుత్వం లక్ష్యం. పట్టణంలో 545, కపిలేశ్వరపురంలో 257, రాయవరంలో 329, మండపేట మండలంలో 1060 లక్ష్యంకాగా కపిలేశ్వరపురంలో 88, రాయవరంలో 105, మండపేట రూరల్‌లో 219, మండపేట పట్టణంలో 108 మొత్తంగాను 520 పూర్తి అయ్యాయి. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

వేములపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇల్లు

వేములపల్లిలో లబ్ధిదారుడు నిర్మించుకున్న ఇల్లు

లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుండటంతోపాటు రకరకాలుగా లబ్ధిదారులపై ఒత్తిడి తెస్తున్నారు. వాస్తవానికి క్షేత్ర స్థాయిలో ఇళ్ల నిర్మాణానికి పలు సమస్యలు ఎదురవుతున్నాయి. గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంటు, ఇనుము వంటి కీలక సామాగ్రి అందుబాటులో ఉన్నా లబ్ధిదారులు ముందుకు రావటంలేదు. మండపేట మండల పరిధిలో 12 గ్రామాలకు 9 గ్రామాల వారికి మండపేట పట్టణం సహా అయా గ్రామాల్లో స్థలాలు లేక, ద్వారపూడి శివారు వేములపల్లిలో 23 లే అవుట్లలో 4588 మందికి స్థలాలు కేటాయించారు. స్థానికంగా వివిధ వర్గలలో ఉన్నవారు ఆర్థిక సమస్యలున్న వారు మండపేటకు పది కి.మీ దూరంలోని వేములపల్లి లే అవుట్‌కు వెళ్లి ఇళ్లు నిర్మించుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. అక్కడ నివాసం ఉండి రోజువారీ పనులకు రాకపోకలు సాగించడం కష్టతరమవుతుందనేది కొందరి వాదన. ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి 480 కిలోల ఇనుము, 20 టన్నుల ఇసుక, 90 బస్తాల సిమెంటుతో పాటు డోర్లు, తదితర 12 రకాల గృహోపకరణాలను రూ.1.80 లక్షల లోనులో భాగంగా అందిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఇల్లు కట్టుకునేందుకు మరింత నగదు వెచ్చించాల్సి వస్తుండటంలో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు వెనకడుగు వేస్తున్నారని మరో వాదన.

లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి

నిర్మాణాలు పూర్తయిన వాటికి 15 నుంచి 20 రోజుల్లో బిల్లులు చెల్లిస్తున్నాం. నిర్మాణాలు పూర్తికి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇసుక, ఇనుము, సిమెంటు అందుబాటులో ఉంది. లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాము.

-కె.శ్రీనివాసరెడ్డి ఇన్‌ఛార్జి, డిఇ. గృహనిర్మాణ శాఖ, మండపేట

చలో ఢిల్లీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం స్థానిక యుటిఎఫ్ హోంలో శనివారం సమావేశం జరిగింది. సమావేశంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పశ్చిమాల వసంతకుమార్ మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయకార్మిక ప్రజా వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిం చాలన్నారు. దేశానికి మోడి ముప్పు అనే అంశంపై ప్రజల్లో తీసుకెళ్లి వివరించాలని సమావేశంలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పి.జేబీ, గంగారత్నం, జె.దైవ కృప, విజయ, మణిమాల, విజయ, ధోనిపాటి సత్య నారాయణ, వాకపల్లి హరీష్, అయితాబత్తుల ఈశ్వర్, శెట్టి బత్తుల తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్ర రావు పిలుపునిచ్చారు. శనివారం రాజోలు మండలం జగ్గన్నపేట, మొగలకుదురు ప్రాంతాల్లో ఏప్రిల్5న చలో ఢిల్లీ కార్యమాన్ని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలను పట్టించు కోకుండా వాళ్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించ లేకుండా కాలయాపన చేస్తోందన్నారు. మోడీ ప్రభు త్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా ఉందన్నారు. చాలాకాలం నుంచి కోరుతున్న కనీస వేతనం నెలకి రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు తదితర డిమాండ్లను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వ్యవసాయ కార్మికు లకు కనీస వేతనాలు, ఉపాధి, భద్రత, పిఎఫ్ పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలతో కూడిన సమగ్ర చట్టం తేవాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని తూట్లు పొడుస్తూ కేటాయి ంపులు రూ.30 వేల కోట్లు కోత పెట్టిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాసులపై పన్నులు పెంచి ప్రజలపై సంవత్సరానికి రూ.మూడున్నర లక్షల కోట్ల భారాలు మోపిందన్నారు. కార్యక్రమంలో బి.పర్వ తాలు, కోటి, సుబ్రహ్మణ్యం, గోపాలకృష్ణ, యం. దుర్గారావు, కార్తిక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాలనాయకులు

జగ్గన్నపేటలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ధాన్యం కొనుగోలుకు ఆర్‌బికెలలో ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఆలమూరు

రబి సీజన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ తులసి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి కె.నాగేశ్వరరావు, జిల్లా కోఆపరేటివ్ మేనేజర్ రాధాకష్ణ, పౌర సరఫరాల అధికారి పాపారావు, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లతో కూడిన బృందం సిబ్బందిని ఆదేశించారు. జెసి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రాలను, పిఎసిఎస్ లను జిల్లా స్థాయి అధికారులు తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలమూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో ఉన్న స్థానిక మండలంతో పాటు మండపేట, కపిలేశ్వరపురం మండలాలను పూర్తిస్థాయిలో ఆర్‌బికెలను పరిశీలన చేసినట్లు వారు తెలిపారు. రబీకి సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ దగ్గర పడిందన్నారు. ఇందుకు ఆర్‌బికెల్లో సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామన్నారు. అలాగే అందుబాటులో ఉన్న పరికరాలను, గత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏవో లక్ష్మీ లావణ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బికెను పరిశీలిస్తున్న జిల్లా అధికారుల బృందం

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

కపిలేశ్వరపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల ఆలమూరు మండలంలో పలు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాల పోస్టులు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఒ ఎ.గజలక్ష్మి శనివారం తెలిపారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సిడిపిఒ తెలిపారు. **మండపేట** కపిలేశ్వరపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల మండపేట మండలంలోని వెలగతోడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఒ ఎ.గజలక్ష్మి తెలిపారు. మరిన్ని వివ రాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

'వైసిపి' విధానాలకు వ్యతిరేక తీర్పు

ప్రజాశక్తి-అమలాపురం

శాసన మండలి ఎన్నికల్లో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల్లో విద్యావంతులు వైసిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును సిపిఎం స్వాగతిస్తోందనీ ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి రాష్ట్ర ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారన్నారు. అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించడం మొదలు డబ్బు వెదజల్లడం, అధికార దుర్వినియోగం, దొంగ ఓట్లు వేయించడం వరకు అధికార వైసిపి అనేక అక్ర మాలకు పాల్పడినా వారికి పరాజయం తప్పలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర శ్రమ జీవుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వ తీరుకు ప్రతిఘటనే పట్టభద్రుల తాజా తీర్పు ప్రభుత్వ విధానాలకు నిరసనగాను, వాటికి వ్యతిరేకంగా సాగిస్తున్న ఉద్యమాల కొనసాగింపుగానే పట్టభద్రులు ఓటును వినియోగించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఐక్య ఉద్యమాలను నిర్వహించి ప్రజాసమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం మెడలు వంచాలన్నారు. అన్ని వర్గాలు, తరగతుల ప్రజానీకం పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ విధానాలపై పునరాలోచించి, ప్రజానుకూల చర్యలు చేపట్టాలని, నిర్బంధ వైఖరిని విడనాడాలని కోరుతున్నామన్నారు.

దాతకు స్వామివారిచిత్రపటం అందిస్తున్న దృశ్యం

బాలబాలాజీ అన్నదాన నిధికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ దేవ స్థానం శాశ్వత అన్నదాన నిధికి గోగన్నమఠం వాసులు సాగి సత్యనారాయణ రాజు జ్ఞాప కార్థం వారి సతీమణి విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు రూ.25వేల విరాళం ఇచ్చి నట్లు ఇఒ ఎంకెటి.వరప్రసాద్ శనివారం తెలి పారు. దాతకు స్వామివారి చిత్రపటం అందజేశారు.

అయినవిల్లిలో అన్నదాన నిధికి విరాళం

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి నిత్యాన్ననిధికి మామిడికుదురు మండలం గోగన్నమఠంకు చెందిన సాగి విజయలక్ష్మి కుటుంబ సభ్యులు రూ.25వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు.

పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల శనివారం చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. **రామచంద్రపురం** మున్సిపల్ పరిధిలో ద్రాక్షారామ రోడ్డు పెద్ద వంతెన వద్ద శాంతినగర్ యూత్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతపల్లి నాగేశ్వరరావు వార్డ్ కౌన్సిలర్స్ కేతా శ్రీను, కోటి శ్రీ కన్య కనకదుర్గారావు, కేతా సుజాత శ్రీను తదితరులు పాల్గొన్నారు. యూత్ కమిటీ సభ్యులు టేకుమూడి అన్నమయ్య, రాయుడు గోపి, ధర్మవరపు కష్ణ, కేతాసూరిబాబు అనుసూరి సూరిబాబు హాజరయ్యారు.శనివారం దాత పెంకే కల్కి మూర్తి దీనిని ప్రారంభించారు. **ఆలమూరు** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎంపిడిఒ కె.జాన్ లింకన్ శుక్రవారం ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి నేపథ్యంలో కార్యాలయానికి వచ్చి, వెళ్లే వారి దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, ఎఒ రామ స్వరూప్, సిబ్బంది పాల్గొన్నారు.

140 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పడమర ఖండ్రికలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో 140 మందికి వైద్య సేవలు అందించారు. సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్న కుమారి, డాక్టర్ జె.అనూజ ప్రియాంక తమ సిబ్బందితో గ్రామంలో పలు వ్యాధులకు సంబంధించి రోగులకు వైద్య సేవలు నిర్వహి ంచి మందులను అందజేశారు. కార్యక్రమ ంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, సూపర్‌వైజర్ పి.సురేష్, ఎంపిటిసి.సభ్యులు పి.శేషారత్నం, మాజీ సర్పంచ్ వి.శ్రీను, ఎన్.సూర్య కుమార్, టి.నాగబుజ్జి, ఎస్.అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల వినియోగం తప్పనిసరి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రతి పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా బైజ్యూస్ ట్యాబ్ ఉపయోగించాలని కాకినాడ జోన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి సూచించారు. ద్రాక్షారామ జెడ్‌పి ఉన్నత పాఠశాల ను ఆమె శనివారం తనిఖీ చేశారు. ఈ నెల 21న ప్రారంభం కాబోతున్న రాగి జావా కార్యక్రమానికి సంబంధించి ట్రయిల్ వెర్షన్‌ను పరిశీలించారు. ఎనిమిదవ తరగతిని సందర్శించి పాఠశాలలో బై జ్యూస్ టాబ్ ను విద్యార్థులు ఉపయోగించే విధానాలు గురించి అడిగితెలుసుకున్నారు. ఉపాధ్యాయులంతా బైజ్యూస్ కంటెంట్ కచ్చితంగా చూడాలన్నారు. పాఠశాల్లో జరుగుతున్న నాడు-నేడు రెండవ దశ పనులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల రికార్డును పరిశీలించి తగు సూచనలు చేశారు.

బైజూస్ ట్యాబ్‌ను పరిశీలిస్తున ఆర్‌జెడి

కార్యక్రమంలో ఎంఇఒ మానుపూడి శ్రీనివాసు, పాఠశాల హెచ్‌ఎం పిఎస్‌బిఎస్‌కె.సుందరి, జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం తదితరులుపాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి సాధ్యమని ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి అన్నారు. ప్రతి మూడు నెలలకో సారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎం పి పి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఎంపిడిఒ ఎ.లక్ష్మీరెడ్డి పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఎం.రహ్మతుల్లా హాజరయ్యారు. మండల స్థాయిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని ఆయా శాఖల పరంగా చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను సమావేశం సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణ రాజు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆంగ్ల పరీక్షకు 13 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - మండపేట

రాయవరం ప్రభుత్వ జూని యర్ కాలేజీలో శుక్రవారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు 264 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 13 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ డివివిఎన్ఆర్.రెడ్డి తెలిపారు.

కార్టూ'నిజం'

వృద్ధురాలిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి-రాజోలు

కడలిలో వృద్ధురాలిపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన భూకబ్జా దారులను అరెస్టు చేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాజోలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు దళిత బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజామణి మాట్లాడుతూ నలభై ఏళ్లుగా కడలిలో సర్వే నెంబర్ 704/1లో తాటాకింట్లో నివాసం ఉంటున్న అల్లు సత్యవతిని శుక్రవారం ఇరవై మంది దౌర్జన్యంగా కొట్టారన్నారు. తీవ్ర గాయాలతో బాధితురాలు రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. ఆమెను రక్షించేందుకు వచ్చిన ఆమె కోడలు, కొడుకు, కుమార్తె పైన భూకబ్జాదారులు దాడికి పాల్పడ్డారని అన్నారు. స్థానికంగా ఉన్న రాజకీయనాయకుల అండ దండలతో కోర్టు పరిధిలోఉన్న భూమిలో దౌర్జన్యం చేశారని అన్నారు. న్యాయం చేయా అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారు ఆరోపించారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, ఎపి రైతు కూలీల సంఘం జిల్లా కార్యదర్శి కొండా దుర్గా రావు పిడిఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు దీపాటి శివ ప్రసాద్, సిపిఐ నాయకులు దేవ రాజేంద్ర ప్రసాద్, బిఎస్‌పి నాయకులు బడుగు సాయిబాబు, అకుమర్తి భూషణం తదితరులు పాల్గొన్నారు.

మణికుమారి మృతిపై దర్యాప్తునకు డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

హసన్ బాదకు చెందిన హాస్టల్ విద్యార్థిని మణి కుమారి మృతి పై సమగ్ర దర్యాప్తు చేయాలని పిడిఎస్‌యు-ఎఐకెఎంఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి.మణికుమారి కుటుంబన్ని ప్రజా సంఘాలు నాయకులు శనివారం పరామర్శించారు. పిడిఎస్‌యు ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూ మాట్లాడుతూ పులిదిండి మణికుమారి కాకినాడలోని జగన్నాథపురం ప్రభుత్వ బాలికల వసతి గృహం నెంబర్2లో 8వ తరగతి చదివిందని, మణికుమారి అనారోగ్యం బారిన పడిన కారణంగా చనిపోయిందన్నారు. మణికుమారిని హాస్టల్ వార్డెన్ సరైనసమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లకుండా ఉండడం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యార్థిని మృతి చెందిందని ఆరోపించారు. వార్డెన్ తల్లిదండ్రులుకు విద్యార్థిని ఆరోగ్యం విషయంలో తెలియపర్చలేదన్నారు. వార్డెన్, ఎఎస్‌డబ్ల్యుఒ, డిడిల నిర్లక్ష్యం కారణంగా మణి కుమారి మృతి చెందిందని ఆరోపించారు.. దీనికి బాధ్యత వార్డెన్ వాణి, ప్రభుత్వం వహించాలని తక్షణమే కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం అందించాలని, కుటుంబంలో ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. వార్డెన్ డిడి, ఎఎస్ డబ్ల్యుఒలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం జరిగేవరకుపోరాడుతామని ప్రజాసంఘాలు నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఎ.కృష్ణ, పి.బసవయ్య, పి.శ్రీను, కృష్ణవేణి, ఎస్.సందీప్త తదితరులుపాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు చేస్తున్నామని ఆ శాఖ రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీ ధర వర్మ అన్నారు. ఏడిద సీతానగరంలో ఏజీయల్ ఫీడర్ కు సంబంధించి జరుగుతున్న పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనులు జరిగే ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులు తమ ఉద్యోగులకు సహకరించాలన్నారు.

వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మండపేట

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు కొంత సమయం అంతరాయం కలిగింది. వర్షాలు కురిస్తే పంటలకు తెగుళ్ల వ్యాపిస్తాయని రైతులు అంటున్నారు.

సేవలు అందించడమే 'కలామ్ ట్రస్ట్' లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

పేదలకు సేవలందించడమే లక్ష్యంగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ షేక్ మౌలానా, వైస్ చైర్మన్ షేక్ ఇబ్రహీం అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక విజయలక్ష్మి నగర్ లోని ఆదివారం చారిటబుల్ ట్రస్ట్ భవనం ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ చిన్న బాదులా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

యువతిని రక్షించిన కానిస్టేబుల్‌కు అభినందన

ప్రజాశక్తి-అమలాపురం

కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న ఎస్‌పి

గోదావరిలో దూకిన యువతిని రక్షించిన ఎఆర్ కానిస్టేబుల్‌ను పలువురు అభినందించారు. యానాంకు చెందిన యువతి ఎదురులంక బ్రిడ్జి పై నుంచి శుక్రవారం సాయంత్రం గోదావరిలో దూకి ఆత్మహత్యా యత్నం చేసిన విషయం విదితమే. అదే సమయంలో అటుగా వెళుతున్న అమలాపురంలో పని చేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ అంగాని వీరబాబు గోదావరిలో దూకి ఆమెను రక్షించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా వీరబాబును అభినందించి నగదును రివార్డుగా అందించారు. యువతిని కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ వీరబాబును అసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో సన్మానించి రూ.5వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి పి.విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

రూ.18 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

ప్రజాశక్తి-మండపేట

కౌన్సిల్ సభ్యుల సంబరాలు

గడిచిన రెండేళ్లలో పట్టణంలో సుమారు రూ.18 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందంగా ఉందని మున్సిపల్ ఛైర్‌పర్సన రాణి అన్నారు. కౌన్సిల్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండపేట మున్సిపల్ కార్యాలయంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాణి కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు చిట్టూరి సతీష్, కొవ్వాడ బేబీ అప్పనబాబు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో తీసుకోవలసిన చర్యలపై శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ,కెఎస్ గౌరీ కుమారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా గ్రామాల సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యుఎస్ డిఇఇ, పార్థసారథి వేసవి కాలంలో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. సమావేశంలో సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి,కుంచె బుల్లియ్య,పెయ్యల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

క్రీడాకారునికి అభినందన

ప్రజాశక్తి - అంబాజీపేట

పునీత్‌ను అభినందిస్తున్న సర్పంచ్, తదితరులు

ఈనెల 24న విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గంగలకుర్రు అగ్రహారం హై స్కూల్ విద్యార్థి గుబ్బల పునీత్ ను శనివారం సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో సిఎమ్‌ఒ బి.సుబ్రహ్మణ్యం, డిసిఇబి సెక్రటరీ బి.హనుమంతరావు, ప్రాజెక్టు ఆఫీసర్ సిహెచ్.ఉదయ్ కుమార్, ఎంపిటిసి విత్తనాల భవాని, ఆర్ బికె ఛైర్మన్ ఎమ్ఎమ్ శెట్టి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం.సూర్యనారాయణ, కట్టా సుబ్రహ్మణ్యం, తదితరులు వీరిని అభినందించిన వారిలో ఉన్నారు.

మెర్నిపాడులో పాఠశాల నిర్మాణ పనులు

నాడు-నేడు పనులు ప్రారంభం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-మండపేట

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం నుంచి నాడు-నేడు పనులు ప్రారంభమయ్యాయి. పనులు నిలిచి పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని 'ప్రజాశక్తి'లో వచ్చిన వార్తలకు స్పందించిన ప్రభుత్వం శుక్రవారం నిధులు విడుదల చేయడంతో పనులు ప్రారంభ మయ్యాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 57 ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో పనులు జరుగుతున్నాయని సుమారు రూ.రెండు కోట్ల మేర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు ఎంఇఒ తెలిపారు.

టిడిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయం సాధించటంపై జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సంబరాలు చేసుకున్నారు. పలుచోట్ల కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చారు

అమలాపురం ఎంఎల్‌సి స్థానాల్లో గెలుపొందిన సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో శనివారం టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సమయంలో టౌన్ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన టిడిపి కార్యకర్తపై చేయి చేసుకున్నారనీ, సిఐ క్షమాపణ చెప్పాలంటూ టిడిపి నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం యువకునికి సీఐ క్షమాపణ చెప్పడంతో ధర్నా విరమించారు.

నేరాలు ఘోరాలు

కాలేజీ పైనుంచి విద్యార్థిని తోసివేత
తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

ప్రజాశక్తి-అయినవిల్లి

ఒక విద్యార్థిని తోటి విద్యార్థులు నర్సింగ్ కాలేజీ పైఅంతస్తు నుంచి తోసి వేసిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరంలోని నర్సింగ్ కళాశాలలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేటలోని పలివెలకు చెందిన బూసి పల్లవి ముక్తేశ్వరం వైఎస్ఆర్ అండ్ బిఆర్ఎస్ నర్సింగ్ కాలేజ్ ఫస్టియర్ చదువుతోంది. శుక్రవారం రాత్రి హాస్టల్ గదిలో తోటి విద్యార్థులతో డబ్బుల విషయమై వాగ్వి వాదం చోటు చేసుకుంది. శనివారం పల్లవి బ్రష్ చేసుకుంటుండగా తనను పై అంతస్తు నుంచి వెనుక నుంచి గెంటి వేశారని విద్యార్థిని తెలిపింది. తీవ్రంగా గాయపడిన ఆమెను అమలాపురం ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతోంది. ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకుని రోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి శనివారం ఫ్యాన్కు ఉరివేసుకుని చనిపోయినట్లు కాకినాడ వన్టౌన్ పోలీసులు తెలిపారు. సామర్లకోటకు చెందిన చక్కిదల వెంకట రమణ ఆస్మా వ్యాధితో బాధ పడుతున్నాడని రెండు రోజుల క్రితం కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేశారు. అయితే అతను అనుకోకుండా ఫాన్కు ఉరివేసుకుని చనిపోయి ఉండడం గమనించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే కాకినాడ వన్ టౌన్ పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన వెంకటరమణ ఆస్పత్రిలో జరుగుతున్న సివిల్ కాంట్రాక్ట్ పనుల్లో సూపర్వైజర్ పనిచేస్తున్నాడు. అతనికి ఆస్మా కారణంగా గాలి ఇబ్బంది ఉన్నదని, దాని కారణంగా బుధవారం రాత్రి ఇంట్లో కళ్ళు తిరిగి పడిపోవడంతో వెంటనే గురువారం ఉదయం హాస్పిటల్లో చేర్పించినట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి హాస్పిటల్లో వున్న తన కొడుకును ఇంట్లో అమ్మ ఒక్కరే వుంది గాబట్టి నువ్వు వెళ్లి ఉదయం రమ్మని పంపించినట్లు తెలిపారు. అయితే ఉదయం వచ్చే సరికి ఆయన ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిసిందని కొడుకు వాపోయారు. అయితే చనిపోవడానికి కారణం అనారోగ్య సమస్యేనా లేక కుటుంబ సమస్యలా భవిష్యత్తు తెలియాల్సి ఉంది. కేసును కాకినాడ వన్ టౌన్ సిఐ ఎం.కృష్ణ నేతృత్వంలో ఎస్ఐ చిరంజీవి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.9.91లక్షల నగదు చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో మెహర్ కాంప్లెక్స్ సమీపాన యూనియన్ బ్యాంక్ వద్ద శనివారం పట్టణానికి చెందిన పుల్లా సూరిబాబు అనే వ్యాపారి జూపిటర్ మోటార్ సైకిల్ డిక్కీలో ఉంచిన రూ. 9.91 లక్షల నగదును గుర్తుతెలియని దొంగ అపహరించాడు. బాధితుడు సూరిబాబు ఫిర్యాదుతో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పోలీసు బృందాలు బ్యాంక్ శాఖ సిబ్బంది దొంగ ఆచూకీ కోసం దర్యాప్తును ప్రారంభించారు. బాధితుడు సూరిబాబు తెలిపిన వివరాలు ఇవి.. యూనియన్ బ్యాంక్లో నగదు డిపాజిట్ చేసేందుకు వ్యాపారానికి సంబంధించిన సొమ్ము 9.91 లక్షలు తన జుపిటర్ మోటార్ సైకిల్ డిక్కీలో పెట్టి బ్యాంక్ ఎదుట తన షాపుల వద్ద బండి పెట్టి షాపులోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి నగదు మాయమైందన్నారు. అయితే సమీపంలోని సీసీటీవీ పుటేజీలను పరిశీలించగా తన మోటార్ సైకిల్ ఉంచిన స్థలంలో సీసీ కెమెరాకు అడ్డుగా ఒక ఫ్లెక్సీ బోర్డు ఉండడంతో చోరీ చేసిన వ్యక్తి కెమెరాకు చిక్కలేదని బాధితుడు సూరిబాబు పోలీసులకు తెలిపారు. కాగా అనుమానితులపై మెహర్ కాంప్లెక్స్ సెంటర్ మొదలుకొని స్టేషన్ సెంటర్ వైపు రచన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వైపు గల అన్ని సీసీటీవీ పుటేజీలను పరిశీలించేందుకు పోలీసు బృందాలు విచారణ తక్షణమే దర్యాప్తు చర్యలు ప్రారంభించారు. కాగా చోరీ జరిగిన ప్రాంతాన్ని క్రైమ్ డి.ఎస్.పి, పెద్దాపురం సిఐ సయ్యం తదితరులు పరిశీలించారు. సూరిబాబు ఫిర్యాదు మేరకు స్థానిక సిఐ దుర్గాప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్సైజ్ స్టేషన్లో తాగుబోతు వీరంగం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం తెల్లవారుజామున తాగుబోతు కత్తితో వీరంగం సృష్టించాడు. స్టేషన్ సెంట్రీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ చిన్నప్పడుగా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెండ్యాల శ్రీను అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో స్టేషన్ గేటు తీయమని కేకలేశాడు అన్నారు. గేటు తీయకపోవటంతో గోడదూకి లోపలికి వచ్చి కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించడంతో స్టేషన్ లోపలికి వెళ్లి తలుపులు వేసుకున్నామన్నారు. దీంతో అతను ఎక్సైజ్ జీపు అద్దాలు బద్దలు కొట్టి, మోటార్ సైకిల్ అరటి చెట్లను ఇష్టానుసారం కత్తితో నరికి వెనుతిరిగి వెళ్లిపోయాడని తెలిపారు. ఈ విషయమై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మెడలో బంగారం చోరీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లరేవు మెయిన్ రోడ్డు పై శనివారం ఒక వృద్ధ మహిళ మెడలోని బంగారు వస్తువులను చోరీ చేసినట్లు కోరంగి ఎస్ఐ. పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి తాళ్లరేవు లో గల పోస్ట్ ఆఫీస్ వద్ద వృద్ధురాలు నడిచి వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు మోపెడ్ పై ఆమె ఎదురుగా వచ్చి ఆమె మెడలోని బంగారం గొలుసు, నల్లపూసలు లాక్కుని యానాం వైపు వెళ్లిపోయారన్నారు. వారిద్దరూ నిక్కరు ధరించి ఉన్నారు. మోపెడ్ నడిపే వ్యక్తి ముదురు (ఆకుపచ్చ కావచ్చు) రంగు టీ-షర్ట్, వెనక కూర్చున్న వ్యక్తి నలుపు రంగు టీ షర్ట్ వేసుకున్నట్లు గా గుర్తించారు. ఆచూకీ తెలిస్తే సెల్ నెంబర్ 9440796558కు తెలియచేయాలని పోలీసులు పేర్కొన్నారు.

నలుగురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలానికి చెందిన ఒక మహిళతో పాటు నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి తాళ్లపూడి తహశీల్దార్ టి.రాధిక ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ కొవ్వూరు సిఐ వి సత్యనారాయణ శనివారం తెలిపారు. అన్నదేవరపేటకు చెందిన కె.రమణ, తిరుగుడు మెట్టకు చెందిన వి.గణపతి, తుపాకులగూడెంకు చెందిన ఎస్.సత్యనారాయణ, వేగేశ్వరపురం గ్రామానికి చెందిన కె.వీర వెంకట సత్యనారాయణపై బైండోవర్ కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

క్రమంగా వ్యతిరేకత.. ఆశల బడ్జెట్ తలకిందులు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజల్లో వ్యతిరేకత క్రమ క్రమంగా వ్యక్తమవుతుండటంతో అధికార పార్టీ, అనుయాయులను నైరాశ్యం వెంటాడుతోంది. తాజాగా జరిగిన ఎంఎల్సి ఎన్నికల్లో స్థానిక సంస్థలు మినహాయిస్తే పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాల్లో అధికార పార్టీ అభ్యర్థులకు చుక్కెదురైంది. స్వల్ప మెజారిటీతో కొన్ని చోట్ల విజయం వరించినా మరి కొన్ని చోట్ల అపజయం తప్పలేదు. విజయం సాధించిన స్థానాల్లో జరిగిన అక్రమాలపై సర్వత్రా చర్చ నడుస్తోంది. రూ. కోట్లు ఖర్చు చేయటం, దొంగ ఓట్లు చేర్పించటమే ప్రధాన కారణమనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల భవిష్య నిధిని హరించి సిపిఎస్ పెన్షన్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా రద్దు చేసి, పాత విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన విషయం విదితమే. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదు. హామీని అమలు చేయమని కోరిన ఉపాధ్యాయులపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడటం పరిపాటిగా మారింది. మరో వైపు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకూడా బుట్టదాఖలైంది. దీంతో పట్టభద్రుల ఆగ్రహానికి సైతం గురికాక తప్పలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 175కి 175 స్థానాలు గెలుస్తామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులకు తాజా ఫలితాలతో కొంత ప్రజాభిప్రాయంపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పాలకులు నేర్చుకోకపోతే రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ ప్రజాసంఘాలు హితవు పలుకుతున్నాయి.

ఆశల బడ్జెట్ తలకిందులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలను తలకిందులు చేసింది. మరో ఏడాదిలో ఎన్నికలు రానున్నాయనే వాతావరణం ఉండటంతో ఈ బడ్జెట్కు ఓ ప్రత్యేకత ఉంది. జిల్లాలో ఫలితాలే ప్రత్యక్ష మంత్రా వ్యక్తమవుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. జిల్లాల పునర్విభజన తర్వాత ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. గతంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయి. ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించటంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడింది. అత్యధిక మంది ఉపాధి పొందుతున్న వ్యవసాయ రంగానికి మొండి చేయి చూపించింది. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించటంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జిల్లాలో కీలకమైన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ హెడ్వర్క్స్కు గతంలో కేటాయించిన రూ.61 కోట్లు ఇప్పటికీ వెచ్చించలేదు. తాజా బడ్జెట్లో కేటాయింపుల ప్రస్తావనే లేకపోవటం ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతుందని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. కాల్వల ఆధునీకరణ లేకపోవటంతో ప్రతి ఏటా రబీలో పంటలు బీడువారిపోతూ ఉండటంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. రైతు పక్షపాత ప్రభుత్వం అంటూనే.. నీటి వనరుల నిర్వహణపై దృష్టి సారించకపోవటం, గోదావరి నది పరిరక్షణకు నిధులు కేటాయించకపోవటం విస్మయానికి గురి చేస్తోంది.

విద్యార్థుల్లో టెన్షన్.. టెన్షన్..

విద్యార్థులకు పరీక్షలు మొదలవటంతో సర్వత్రా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓ వైపు ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రుల్లోనూ ఉత్కంఠ తప్పడం లేదు. కరోనా విజృంభణ నేపథ్యంలో అమలు చేసిన లాక్డౌన్ తర్వాత 2022-2023 విద్యా సంవత్సరం పూర్తి స్థాయి తరగతులు జరిగాయి. పదో తరగతి,

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గతేడాది జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విదితమే. తాజాగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లలో అక్కడక్కడా అపసృతులు వ్యక్తమవుతున్నాయి. వసతులు, సౌకర్యాలు కల్పించటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులకు సమస్యల నడుమే పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్మీడియెట్, పదో తరగతి ఫలితాలలో గత పరిస్థితులు పునరావృతం కాకుండా మంచి ఫలితాలు రావాని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల లోనూ ఆకాంక్ష వ్యక్తమవుతోంది. వారి ఆకాంక్షలకు తగ్గటుగానే మంచి ఫలితాలు సాధిస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

వర్షం టెన్షన్... టెన్షన్...

అకాల వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రబీ సాగు కొన్ని చోట్ల వరి పొట్ట దశలో ఉండగా మరి కొన్ని చోట్ల కోత దశకు చేరింది. ఈ పరిస్థితుల్లో అకాల వర్షాలు కురవటం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మెట్ట, డెల్టాలోని శివారు రైతులు గత కొన్ని రోజులుగా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయం విధితమే. తాజా వర్షాలు అక్కడి రైతులకు కొంత ఊరట ఇచ్చాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

యానాం వార్తలు

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

యానాంలో కుండపోత వర్షం..

ప్రజాశక్తి - యానాం

యానాంలో శనివారం కురిసిన భారీ వర్షానికి యానాం రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.భారీ వర్షానికి నియోజకవర్గ లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులైన హై స్కూల్ రోడ్ , విష్ణాలయం వీధి,పిల్లారాయ వీధి ,జిక్రియా నగర్,చిన్న సెంటర్లలో భారీగా వర్షం నీరు చేరింది.యుకెవి నగర్ లో వర్షపు నీరు డ్రెయినేజీ మురుగు నీరు ఏకమై ఇండ్ల ముందు ప్రవహించింది. పిల్లారాయ స్వామి ఆలయం లోపలకి భారీగా వర్షం నీరు చేరింది. ఈ భారీ వర్షం కారణంగా మధ్యాహ్నం స్కూల్లు సెలవు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాలను ఆర్ఎఓ మునుస్వామి వెళ్ళి పరిశీలించారు. సంబంధిత అధికారులు రహదారుల్లో నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం యానాంలో ఉన్న ఆయా మంచినీటి చెరువుల నీటిమట్టాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

యువత మద్యం మత్తుపదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని యానాం చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక బీచ్ రోడ్ లో ఉన్న చైల్డ్ లైన్ ఆఫీస్ నందు ఏఎన్ఎం,ఆశ వర్కర్లకు మత్తు పదార్థాలు తీసుకుంటున్న యువతను ఏ విధంగా గుర్తించాలనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత డ్రగ్స్ కి బానిసలుగా మారుతున్నారని, 15 నుండి 35 వయసు గల మధ్య యువకులే ఎక్కువగా డ్రగ్స్ కు అలవాటు పడిన వారికి ఆకస్మికంగా వారి శరీరంలో ఊహించని మార్పులు సంభవించి అనేక ఆలోచనలు వస్తాయని అలాంటి వారిని గుర్తించి మార్చే ప్రయత్నం చేయాలని కోరారు. యానాం ఆరోగ్య శాఖ సిబ్బంది,జివివిఎస్ తాతారావు, చైల్డ్ లైన్ సిబ్బంది కె దేవి శ్రీదేవి, హెచ్ నూకరత్నం, ఎం గీత, పవన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

యానాం నియోజకవర్గంలో స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష శనివారం నిర్వహించినట్లు సిఎస్ వి నాగ నళిని కుమారి తెలిపారు. ఈ పరీక్షకు వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సుమారు 117 మంది హాజరయ్యారని అన్నారు. ఈ పరీక్ష పుదుచ్చేరి నుండి వచ్చిన అనిమిల్లి రామలింగేశ్వర రావు, క్రీ భవాని ప్రసాద్ నేతత్వంలో జరిగిందని, ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ పరీక్షా కేంద్రాలను దగ్గరుండి పర్యావేక్షించినట్లు తెలిపారు.

వేసవిలో సాగు, తాగునీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా నిర్దిష్ట ప్రణాళికలను అమలుచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ జడ్పి కార్యాలయంలో జరిగిన స్థాయీ సంఘాల సమావేశంలో జడ్పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు వివిధ స్థాయీ సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనులు, సభ్యులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తీసుకున్న చర్యలపై చర్చించారు. అనంతరం చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా సంఘాల ఛైర్పర్సన్ల అధ్యక్షతన జరిగాయని తెలిపారు. సంఘాల సభ్యులు.. అధికారులతో వివిధ అంశాలపై చర్చించారన్నారు. ప్రధానంగా గ్రామీణ నీటి సరఫరా, రహదారులు, వ్యవసాయం, విద్య వైద్య, పంచాయతీరాజ్ తదితర అంశాలపై చర్చించారన్నారు. వేసవిలో సాగు, తాగునీరు సరఫరాకు పటిష్ట ప్రణాళికతో గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా ఆదేశించామన్నారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను అన్నిటిని శుభ్రం చేసుకుని నీటితో నింపేలా,

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి ఛైర్మన్ వేణుగోపాలరావు

పంటలు పండించే రైతులకు సాగునీటి సమస్యలు ఎదురు కాకుండా నీటి ప్రవాహం సక్రమంగా ఉండేందుకు కాలువలను శుభ్రం చేసే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏప్రిల్లో జరుగనున్న పదోతరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఆధీనంలో కాకినాడ రామారావు పేట టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలో గల జిల్లా పరిషత్ కళ్యాణ మండపం అందరికీ అందుబాటులో ఉండేవిధంగా గతంలో ఉన్న అద్దె రుసుము సవరించామని వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా సవరించిన ధరతో కూడిన కరపత్రాన్ని చైర్మన్, సీఈవో, జడ్పిటిసి సభ్యులతో కలిసి విడుదల చేశారు..

- వ్యవసాయ స్థాయీ సంఘం (వ్యవసాయం) ఛైర్మన్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఈ-క్రాప్ నమోదు, ధాన్యం కొనుగోలు, మూడో పంటపై రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా అనుబాబు మాట్లాడుతూ రబీ సీజన్ అనంతరం మూడో పంటగా అపరాలు, పచ్చి రొట్టలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించా లన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో 50 శాతం సబ్సిడీపై అవసరమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

- స్త్రీ, శిశు సంక్షేమం స్థాయీ సంఘం ఛైర్మన్ రొంగల పద్మలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్వాడీ భవనాల నిర్మాణం, చిన్నారులకు పౌష్టికా హారం సరఫరా, నాణ్యత తదితర అంశాలపై సభ్యులు ఐసీడీఎస్ అధికారు లతో కలిసి చర్చించారు.

- గ్రామీణ అభివృద్ధికి సంబంధించి తాగునీరు కొరతగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కుక్కల బెడద నియంత్రిం చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు డీపీవో ఆర్.విక్టర్ సభ్యులకు వివరించారు.

- జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని దినాలు ప్రజలకు కల్పించనున్నట్లు డ్వామా పీడీ ఎం.వెంకటలక్ష్మి వివరించారు.

- ఏజెన్సీ, ఇతర ముంపు మండలాల సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఏజెన్సీ మండలాల జడ్పిటిసి సభ్యులు అధికారులను కోరారు. సమావేశంలో జడ్పి సీఈవో ఎన్వివి సత్యనారాయణ, డిప్యూటీ సిఇఒ ఎ.రమణారెడ్డి, ఎఒ ఎం.బుజ్జి బాబు హౌసింగ్, డీఆర్డీఏ, ఇరిగేషన్, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యా, వైద్యం, రోడ్డు భవనాల, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.5/2022 in O.S.No.43/2007
Between
DHR: శ్రీ గుడివాడ నరసింహారావు, S/o సత్యనారాయణ మూర్తి, హిందూ, వయస్సు 75 సంll, పురుషుడు, వ్యాపారం, రామ్ నగర్, ఉమెన్స్ కాలేజీ రోడ్డు, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
AND
JDRS :1) శ్రీ మద్దుల దుర్గారావు, S/o విశ్వనాథం, హిందూ, వయస్సు 57 సంll, పురుషుడు, వ్యాపారం, మునిపల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
2) శ్రీ మద్దుల తిరుపతేశ్వర రావు, S/o విశ్వనాథం, హిందూ, వయస్సు 48 సంll, పురుషుడు, వ్యాపారం, మునిపల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
యీ నెంబరుతో Notice కోర్టు ద్వారాను, Regd Post ద్వారాను JDRS కు అనేక పర్యాయములు పంపించినన్నూ అమలు జరుగనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది.
యీ నెంబరులో 1వ JDR అయిన శ్రీ మద్దుల దుర్గారావు, S/o విశ్వనాథం, మునిపల్లి 2వ JDR అయిన శ్రీ మద్దుల తిరుపతేశ్వర రావు, S/o విశ్వనాథం మునిపల్లె అనువారు ది.27-3-2023వ తేదీ ఉదయం 10.30లకు శ్రీ కోర్టు వారు పిలిపించే టైముకు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల Exparteచేసి పరోక్షమున తీర్మానించడమగును.
వాయిదా 27-3-2023.
P.Venkanna Babu
Adocate
Nidadavole, E.G.Dt
Cell : 93476 26143

గ్యాస్ సిలిండర్ లీకై ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఎండపల్లి గ్రామంలో గ్యాస్ బండ లీకై తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది శనివారం ఉదయం ఇంట్లో ఉన్న చిన్న పిల్లవాడిని చూసుకుంటున్న సమయంలో వంటగది నుండి గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని తన బాబుని తీసుకుని బయటికి వచ్చినట్లు కొండ చంటిబాబు భార్య తెలిపింది. మంటలు పూర్తిస్థాయిలో వ్యాపించడంతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బందిచేరుకుని మంటలను అదుపు చేశారు కానీ అప్పటికే తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో రూ.4 లక్షలు, ఐదు కాసుల బంగారం, గృహోపకరణాలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. పిఠాపురం ఎంఎల్ఎ పెండం దొరబాబు ఆదేశాలతో ఎంపిపికారే సుధా శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారాన్ని వచ్చే విధంగా కృషి చేస్తానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రజాశక్తి - కాకినాడ

యువ ఇంజనీర్లు సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకుని సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జెఎన్టియుకె ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు పిలుపునిచ్చారు. జెఎన్టియుకె ప్రాంగణంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ), మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ) విభాగాల వారు జెఎన్ టియుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ సహకారంతో జాతీయస్థాయి సింపోజియం టెక్ఫెస్ట్ను శనివారం అలూమ్ని ఆడిటోరి యంలో నిర్వహించారు. ఈఈఈ ఫెస్ట్ను ఎన్ కర్స్-2కె23, ఈసిఈ ఫెస్ట్ను ఎస్పార్క్స్-2కె23, మెకానికల్ ఇంజనీరింగ్ ఫెస్ట్ను టార్క్-2కె23గా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రసాదరాజు, ప్రత్యేక అతిథులుగా ఓఎస్ డి.కోటేశ్వరరావు, డిఇ బి.బాలకష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ఎం.హెచ్.ఎం.కష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్లు యు.వి.రత్నకుమారి, కె.మీరా హెబ్ పాల్గొన్నారు. మూడు విభాగాల డైరెక్టర్లు కె.రవీంద్ర, ఎన్.బాలాజీ,

సావనీర్లను, సిడిలను విడుదల చేస్తున్న ఉపకులపతి ప్రసాద్ రాజు, అధ్యాపకులు

ఎన్.మోహన్ రావు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎన్.సుమతి డాక్టర్ వి.జయప్రసాద్, డాక్టర్ వి. కళ్యాణ్ మనోహర్, డా.కె.రమాదేవి, డాక్టర్ ఆర్.మధులు హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం మూడు విభాగాల సావనీర్లను, సిడిలను విడుదల చేశారు. అనంతరం టెక్ ఫెస్ట్ భాగంగా విద్యార్థులకు వర్క్షాప్, ప్రాజెక్టు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, స్పాట్ ఈవెంట్స్, టెక్నికల్ క్విజ్లు నిర్వహిం చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, యుసిఇకె, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 25/2017 in O.S. 170/2016
Between:
జవ్వాది సత్యనారాయణ ...డిక్రీహోల్డర్
మరియు
1) పాలిక అబ్బాయి
2) పాలిక సరస్వతి ...జడ్జిమెంట్డెట్టార్స్
పై నెంబరు గల కేసులో జె.డి.ఆర్స్ నుండి డిక్రీహోల్డర్కు రావలసిన బాకీగాను జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 21-03-2023వ తేదీన ఉదయం గం. 10-30 నిIIల నుండి యిస్తిహారు షరతులకు లోబడి పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవరైనా పాడదలచిన వారు ది. 21-03-2023వ తేదీ ఉదయం గం. 10-30 నిIIలకు పై కోర్టువారి ఎదుట హాజరు కావలెను.
షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), పిఠాపురం సబ్-రిజిస్ట్రీ, పిఠాపురం మండలం, భోగాపురం గ్రామం మరియు భోగాపురం గ్రామ పంచాయితీలోని డో.నెం. 3-357 గల 800 చుIIఅIIల పెంకుటి ఇల్లు మరియు దాని ప్రక్కనే చేర్చుకుని గల య. 0-60 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు: తూరు: కమిటీ హాల్; దక్షిణం: రోడ్డు; పడమర: మోరీ పెద్ద అప్పన్న గారి ఆస్తి; ఉత్తరం: కీర్తి అప్పారావు గారి భూమి.
పై హద్దుల మధ్యగల పెంకుటి ఇల్లు, వ్యవసాయ భూమి వేలం వేయబడును.
DHr విలువ : రూ. 1,50,000/-
అమీనా విలువ : రూ. 3,00,000/-
MVC విలువ : రూ. 17,49,000/-
పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.13-3-2023 పిఠాపురం. సెల్: 9848006149

బాలుని అపహరించిన నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-మండపేట

జెడ్.మేడపాడు బస్ షెల్టర్ వద్ద బాలుడుని అపహరించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్చేశారు. అపహరణ కేసును పోలీసులు ఛేదించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. రూరల్ ఎస్ఐ బల్లా శివకష్ణ శనివారం తెలిపిన వివరాలు ఇవి.. పంతాడి సూరిబాబు భార్య చిన్నారి వారి ఇద్దరు కుమారులతో కలిసి జడ్. మేడపాడు వంతెన వద్ద వున్న బస్ షెల్టర్ లో నివాసం ఉంటున్నారు. బుధవారం ఎవరు లేకపోవడం చూసి ప్రభు(3) అనే చిన్నారిని అపహరించుకుపోయారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. నిందితులు రాజమహేంద్రవరం, ధవలేశ్వరానికి చెందిన వరద చంద్రమోహన్, నవుడు భవాని, తొండవరపు గౌతమి ఈ ముగ్గురు పేద పిల్లలను కిడ్నాప్ చేసి, వారిని వేరొకరికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో బాలుడిని కిడ్నాప్ చేశారు. నిందితులు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నుండి విజయవాడ తీసుకుని వెళ్లి బాలుడుని అక్కడ అమ్మాలని తమకు వచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోనికి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, కిడ్నాప్ కి ఉపయోగించిన బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

లారీ ఢీకొని సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కరిచర్లగూడెం మాతంగమ్మ మెట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మృతి చెందాడు. వివరాలు ఇవి.. గోపాలపురం మండలంలోని భీమోలు గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్గా దేవరపల్లి నవీన్ విధులు నిర్వహిస్తున్నారు. శనివారం గోపాలపురంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రిసెప్షన్ కు హాజరై అనంతరం విధులు ముగించుకుని తన ఇంటికి జంగారెడ్డిగూడెం కారులో వెళుతున్నాడు. ఈ సమయంలో కోదాడ నుంచి వైజాగ్ సిమెంటు లోడుతో వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. నవీన్ మృతదేహాన్ని గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నవీన్ కు వివాహమై ఏడేళ్ల వయసుగల కుమారుడు ఉన్నాడు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్లో టెన్త్ చదువుతున్న నలుగురు విద్యార్థులు స్కూల్లో జరగనున్న ఫేర్వెల్ డేకు హాజరయ్యే సమయంలో.. యర్నగూడెం నుంచి దేవరపల్లి వైపు మోటార్ సైకిల్తో వెళుతూ ముందు వెళ్తున్న ఆటోను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నలుగు విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరు పరిస్థితి విషమంగా ఉంది. వీరిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బంగారం, నగదు చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

బంగారం వస్తువులు, నగదు చోరీచేసిన ఇద్దరు నిందితులను పోలీసులు శనివరాం అరెస్ట్చేశారు. వివరాలు ఇవి.. మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో కాళేవారి వీధిలో ఉంటున్న కాలేమని కళావతి, చింతలపూడి గోగులమ్మకు ఇద్దరు వ్యక్తులు ఈ నెల 13న జ్యూస్లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చి బంగారు వస్తువులు, నగదు చోరీచేశారు. దీనిపై ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్, కేసు నమోదు చేశారు. శనివారం యానాంనికి చెందిన ఇద్దరు నిందితులు గొల్లపల్లి జగదీశ్వరి, ఉండ్రు దుర్గాప్రసాద్ పట్టుకొని వారి వద్ద నుంచి 25 గ్రాములు బంగారం, రూ.7వేలు నగదు స్వాదీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి ముమ్మిడివరం కోర్టులో హాజరుపరచి, వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

మత్స్యకార ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మత్స్యకార ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి కలుగుతుందని జిల్లా మత్స్య శాఖాధికారి షేక్ లాల్ మహమ్మద్ అన్నారు. శనివారం బలుసుతిప్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో అటవీశాఖ, మత్స్య శాఖ ఆధర్వంలో మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల,రొయ్యల వినియోగం పెరగాలంటే, పచ్చళ్లుగా తయారు చేసి అమ్మకాలు చేయాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు గ్రూపులుగా ఏర్పడితే ప్రభుత్వ పరంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. ద్వారపూడి ఎఫ్డిఒ విళ్ల రమణ రావు, ఎఫ్డిఒలు అనురాధ, కె. రామకష్ణ తదితరులున్నారు.

శ్రీనిధి పథకంతో మహిళలకు లబ్ధి

ప్రజాశక్తి-కాట్రేనికోన

స్త్రీ నిధి పథకం మహిళలకు లబ్ధిచేకూరుతుందని స్త్రీ నిధి మేనేజర్ కె.శివ కుమార్ తెలిపారు శనివారం కాట్రేనికోన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరాపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సంఘం సహాయకురాలు ఉద్దేశించి శివకుమార్ మాట్లాడుతూ మహిళలు అధిక వడ్డీలకు గురికాకుండా సెర్ప్, స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. అర్హత గల సంఘ మహిళలు ప్రయోజనం పొందవచ్చునని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ఎమ్.వెంకటేశ్వర రావు, సిసి ఎమ్.విజయ లక్ష్మి, విఒఎలు దుర్గా, జ్యోతి, రుక్మిణీ, బేబీ, సరస్వతి, మంగ, సత్యజ్ఞాన కుమారి తదితరులున్నారు.

తాపేశ్వరంలో జగనన్న ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లను ఎంపిపి ఉండమట్ల వాసు శనివారం పరిశీలించారు. కాలనీలో ఇల్లు నిర్మించుకున్న అందరికీ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కాలనీకి వెళ్లే రోడ్డు పనులు ఆదివారం ప్రారంభిస్తారన్నారు.

పాస్పోర్టు పడిపోయినది
తాళ్ళరేవు మండలం, కోరంగి గ్రామానికి చెందిన జగతాని కుమారి, భర్త: నూకరాజు, డో.నెం. 3-7/1, పెద్దబొడ్డు వెంకటాయపాలెం గ్రామ నివాసి అను నాకు చెందిన నా పాస్పోర్టు నెం. P9989596 ది.10-03-2023 తేదీన తాళ్ళరేవు నుంచి కాకినాడ వెళ్ళు మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసు నందు తెలియపరచవలెను.
జగతాని కుమారి
భర్త: నూకరాజు, డో.నెం.3-7/1,
పెద్దబొడ్డు వెంకటాయపాలెం,
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 90306 89439

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం II ఎడిషనల్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 307/2019 in I.A. No. 910/2019
తెలగరెడ్డి మహాలక్ష్మి అనే లక్ష్మణ్ అదరస్ -పిటీషనర్స్
మరియు
మాదేపల్లి శ్రీను / అదరస్ -రెస్పాండెంట్స్
పై నెంబరు దావా గ్రంధములో మీ పై అనగా
రెండవ రెస్పాండెంట్:
1. గోక పట్టాభిరామయ్య, తండ్రి: జి.ఎస్.ఆర్. ఆంజనేయులు, C/o. రామాలయం గుడి దగ్గర, పందలపర్రు గ్రామము, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
అను వారిపై తెలగరెడ్డి మహాలక్ష్మి అనే లక్ష్మణ్ / అదర్స్ ఒరిజినల్ సూట్లో నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు నోటీసులు అందజేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున ఈ ప్రకటన వేయడమైనది. పై దావా ది.31-03-2023న వాయిదా వేసినందున మీరు స్వయంగా లేదా న్యాయవాది ద్వారా గాని పై కోర్టుకు ఉదయం 10.30 నిIIలకు హాజరు అయి మీ యొక్క జవాబును సమర్పించుకొనవలెను. లేని యెడల మీరు పరోక్షమున తీర్మానించడమగునని తెలియపరచడమైనది.
ముత్తా రామారావు
సెల్: 9441171612
తాడేపల్లిగూడెం జి.సాయికృష్ణ ప్రసాద్
తేది:18-03-2023 సెల్: 9848377977

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: కాకినాడ
I.A.No. 772/2022
in A.S.No. 45/2017
బిట్వీన్:
ముమ్మిడి సత్యశివరామకృష్ణ @ సతీష్ ...పిటీషనరు /అప్పిలెంట్
మరియు
బూరుగుపల్లి వెంకటరమణ అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్
టు: ఆర్-1: బూరుగుపల్లి వెంకటరమణ, తండ్రి: శేషారావు, వ్యాపారం, ఫ్లాట్ నెం. 1, త్రివేణి సంఘం అపార్ట్మెంటు, వెంకటనగర్, కాకినాడ.
ఆర్-2: పులగుర్తి వెంకటేశ్వరి, భర్త: విజయకుమార్, గృహిణి, డో.నెం. 1-150, పెంకే వారి వీధి, తాళ్లరేవు గ్రామం, తాళ్లరేవు మండలం.
పై నెంబరు పిటీషనులో ఆర్1 మరియు ఆర్2 రెస్పాండెట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.04-04-2023నకు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గంII 10:30 నిIIలకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలియ జేసుకొనవలెను. లేనిచో పై పిటీషను మీ పరోక్షమందు తీర్మానించబడును.
వసుధ శ్రీనివాసు
తాడి వెంకటరెడ్డి
న్యాయవాదులు, కాకినాడ.
సెల్: 98486 54030